


మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పామాయిల్ నర్సరీ సాగుపై రైతులతో ముఖాముఖి


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక - 190 శనివారం18 అక్టోబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -6 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# భారీ సరెండర్

## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

**ఆశన్న సహా 208మంది మావోల లొంగుబాటు**

**భారీగా ఆయుధాలు అప్పగింత**

**వారి పునరావాసానికి ఏర్పాట్లు చేస్తామన్న ఛత్తీస్‌ఘడ్ సీఎం**

2లో.



# స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

## ప్రభుత్వం, ఇసిని ప్రశ్నించిన హైకోర్టు

### గడువు కోరడంతో విచారణ రెండు వారాలకు వాయిదా

**హైదరాబాద్,అక్టోబర్ 17 (జర్నలిస్ట్ వార్త )** తెలంగాణ స్థానిక ఎన్నికల నిర్వహణపై కీలక పరిణామాలు చూటుచేసుకుంటున్నాయి. తాజాగా హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై రీనోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని పిటిషన్ లో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఈసీ నోటిఫికేషన్ ను సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ న్యాయవాది సురేందర్ పిటిషన్ వేశారు. దీనిపై ఇవాళ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. వాదనలు విన్న హైకోర్టు.. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించింది. ఎన్నికలు నిర్వహణపై సమాధానం చెప్పేందుకు రెండు వారాల సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ప్రభుత్వం, ఈసీ కోరింది. దీంతో హైకోర్టు ఇందుకు అంగీకరించి రెండు వరాల సమయం ఇచ్చింది. అనంతరం విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచూ ప్రభుత్వం జారీచేసిన జీవోను హోకోర్టు కొట్టివేడంతో**మిగతాది** 2లో...



# కార్పొరేట్ కి ధీటుగా ప్రభుత్వ స్కూళ్ళు

## ప్రభుత్వ బడుల్లో పాలు, అల్పాహారం

**వచ్చే ఏడాది జూన్ నుంచి అమలు**

**నర్సరీ నుంచి 4వ తరగతి వరకు పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలి**

**ప్రణాళికలు సిద్ధం చేయండి : అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**



**హైదరాబాద్ అక్టోబర్ 17 (జర్నలిస్ట్ వార్త )** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాలు, అల్పాహారంతోపాటు మధ్యాహ్న భోజనం అందించేలా ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది జూన్ నుంచి అమలు చేసేలా కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలని కోరారు. విద్యాశాఖ ఉన్నతాధికారులతో శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు కె కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి, **మిగతాది** 2లో...

## నామినేషన్ దాఖలు చేసిన నవీన్ యాదవ్

**యూసుఫ్ గూడ నుంచి భారీ ర్యాలీతో రాక**

**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పొన్నం, వివేక్**




హైదరాబాద్, **అక్టోబర్ 17 (జర్నలిస్ట్ వార్త )**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. **మిగతాది** 2లో...

# బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే

**బిల్లును అడ్డుకోవడంవల్లనే బిసి బంద్**

**బంద్‌కు పూర్తి బాధ్యత బిజెపిదే**

**దమ్ముంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి**

**బిజెపిని డిమాండ చేసిన డిప్యూటి సిఎం భట్టి**



ఖమ్మం **అక్టోబర్ 17 (జర్నలిస్టు జర్నీ న్యూస్)** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ..**మిగతాది** 2లో...



# గుజరాత్‌లో కొలువుదీరిన కొత్త మంత్రివర్గం

**26మంది కొత్త మంత్రుల ప్రమాణం**

**క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజాకు చోటు**

గాంధీనగం**అక్టోబర్ 17 (జర్నలిస్ట్ వార్త )** గుజరాత్‌లో కేబినేట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ముఖ్యమంత్రి మినహా మిగతా మంత్రులంతా రాజీనామా చేయడంతో శుక్రవారం నూతన క్యాబినెట్ ఏర్పాటు అయింది. గాంధీ నగర్‌లో శుక్రవారం**మిగతాది** 2లో...



2లో.

# నేడు రాష్ట్ర బంద్

## 42 శాతం రిజర్వేషన్ల కోసం బీసీ జేఏసీ పిలుపు

**సకల జనులు పాల్గొనాలి.. బీసీల ఆకాంక్ష ఢిల్లీకి వినిపించాలి**

**అన్ని రాజకీయ పార్టీలు, సామాజిక, ప్రజాసంఘాల మద్దతు**



# పత్తిని కేంద్రమే కొనుగోలు చేస్తుంది

**సీసీఐ ద్వారా క్వింటాల్ పత్తి రూ.8,110కు కొనుగోలు - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్, **అక్టోబర్ 17 (జర్నలిస్ట్ వార్త )** కేంద్ర ప్రభుత్వం పత్తిని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. క్వింటాల్ పత్తి రూ.8,110 ధరకు సీసీఐ ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. తెలంగాణలో పత్తి సాగు ఉత్పత్తి పెరుగుతోందని.. పత్తి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ముందు ఉందన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో వరితో పాటు అత్యధికంగా సాగవుతున్న పంట పత్తి అని.. రాష్ట్రంలో 45లక్షల ఎకరాల్లో పత్తి సాగు అవుతోందని తెలిపారు.**మిగతాది** 2లో...

# బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే

(మొదటి పేజీ తరువాయి)

తొలిసారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కులగణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్రపతికి పంపించినట్లు తెలిపారు. అయితే తాము పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఇది బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని భట్టి మండిపడ్డారు. ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేశామని.. బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పాస్ చేయడమే కాకుండా న్యాయస్థానాలకు కూడా వెళ్తోందన్నారు. ఓబీసీపై సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాదులు పోరాడుతున్నారని తెలిపారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో పెట్టక పోవడం వల్లే... ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ కష్టమని సుప్రీం కోర్టు చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. బీజేపీ పార్టీ వల్లనే బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు.

దీని వల్ల రాష్ట్రంలో ఓబీసీ సంఘాలన్నీ కూడా రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. రేపు జరిగే ఓబీసీ బంద్‌కు ప్రధాన కారణం బీజేపీ అని అన్నారు. ఓబీసీల బంద్‌లో అన్ని పార్టీల సంఘాలు ఆమోదం తెలిపాయని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఓబీసీ బిల్లుపై ఎందుకు మొండి వైఖరి చూపిస్తున్నారని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్‌లను ప్రశ్నించారు. ప్రధానితో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఓబీసీ బిల్లును ఎందుకు పాస్ చేయించడం లేదని నిలదీశారు. బిల్లులకు అడ్డుపడుతూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క బీసీలే కాదు అన్ని వర్గాల ప్రజలు కూడా.. బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ చేస్తున్న ఆగడాలను అందరూ గమనిస్తున్నారని.. కమలం పార్టీ విధానాలకు వ్యతిరేకంగా ఈ బంద్ జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ప్రధానిని కలిసేందుకు సీఎం రేవంత్ లేఖ రాసినా ఆయన సమయమివ్వలేదని చెప్పారు. ఈ అంశంలో రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు చొరవ తీసుకుని అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని భట్టి విక్రమార్క కోరారు. ప్రధాని సమయం ఇస్తే.. అఖిలపక్షంతో కలిసి వచ్చేందుకు సీఎం రేవంత్ సిద్ధమని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టిన విషయాన్ని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించేందుకు భాజపా ఎందుకు అడ్డుపడుతోందని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై బీసీ సంఘాలు చేపట్టిన తెలంగాణ బంద్ భాజపా వైఖరికి వ్యతిరేకంగా జరుగుతోందన్నారు. దీనికి కాంగ్రెస్ శ్రేణులతో పాటు అందరూ మద్దతు తెలపాలని కోరారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు డిప్యూటీ సీఎం. సింగరేణి కార్మికులకు దీపావళికి 400 కోట్ల రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని ప్రకటించారు. సింగరేణి ఖమ్మం జిల్లా నుండే మొదలైందని.. ఇక్కడ మొదలై రాష్ట్రం అంతటా వ్యాపించిందన్నారు. సింగరేణి కార్మికులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దీపావళి శుభాకాంక్షలు తెలి

# నేడు రాష్ట్ర బంద్

## 42 శాతం రిజర్వేషన్ల కోసం బీసీ జేఏసీ పిలుపు

హైదరాబాద్ **అక్టోబర్ 17 (జర్నలిస్ట్ వార్త )**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ శనివారం రాష్ట్రబంద్‌కు పిలుపునిచ్చింది. సకల జనులు ఈ బంద్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేసింది. బీసీల ఆకాంక్షలు ఢిల్లీకి వినిపించేలా నిర్వహించనున్నట్టు ప్రకటించింది. ఈ బంద్‌కు మద్దతునివ్వాలంటూ అన్ని రాజకీయ పార్టీలనూ బీసీ జేఏసీ ప్రతినిధులు కలిసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రబంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలూ ఈ బంద్‌కు మద్దతును ప్రకటించాయి. బీసీ బిల్లును అడ్డుకుంటున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడితేనే మద్దతు ఇస్తామనీ, బంద్‌లో పాల్గొంటామని సీపీఐ(ఎం) స్పష్టం చేసింది. దానిలో భాగంగానే శుక్రవారం రాజ్‌భవన్ ముట్టడిని చేపట్టింది. బిల్లుకు అడ్డుపడుతున్న బీజేపీ కూడా ఈ బంద్‌కు మద్దతు ఇవ్వడం గమనార్హం. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు, గవర్నర్ వ్యవహారశైలికి నిరసనగా శనివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు, బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నట్టు ప్రకటించింది. రాష్ట్రబంద్ నేపథ్యంలో ప్రయివేటు పాఠశాలలు, కాలేజీ యాజమాన్యాలు స్వచ్ఛందంగా సెలవులు ప్రకటించాయి.

రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామంటూ కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. అందుకనుగుణంగా బీసీల రిజర్వేషన్లకు సంబంధించి అసెంబ్లీలో బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ఆర్నెల్లైనా కేంద్ర ప్రభుత్వం ఆమోదించలేదు. అయితే రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్‌ను ఆమోదించి గవర్నర్‌కు పంపించింది. దాన్ని కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. ఆర్డినెన్స్‌పైనా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఆర్డినెన్స్‌పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ జీవో నెంబర్ తొమ్మిదిని విడుదల చేసింది. ఆ జీవో ఆధారంగా రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఆ జీవోను సవాల్ చేస్తూ రెడ్డి జాగృతి హైకోర్టును ఆశ్రయించింది. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు జీవో నెంబర్ తొమ్మిదిపై స్టే విధించింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు ఆగిపోయాయి. హైకోర్టు స్టేను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్‌లీవ్ పిటిషన్ (ఎస్‌-ఎల్‌పీ)ని దాఖలు చేసింది.

అయితే సుప్రీంకోర్టు ఆ స్టేను సమర్థించింది. ఎస్‌-ఎల్‌పీని తిరస్కరించింది. ఈ నేపథ్యంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం తలపెట్టిన రాష్ట్రబంద్‌కు ప్రాధాన్యత సంతరించుకుంది. కాంగ్రెస్, బీజేపీ మద్దతు ఇస్తుండడంతో బీసీ రిజర్వేషన్లకు అడ్డుగా ఉన్నది ఎవరు?అనే ప్రశ్న అందరిలోనూ తలెత్తుతున్నది. రాష్ట్రబంద్ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకమా?, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకమా? లేదంటే కోర్టులకు వ్యతిరేకమా?అని బీసీ జేఏసీని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ద్వారా కులగణన చేపట్టి దాని ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని నిర్ణయించింది. అందులో భాగంగానే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ధర్నా చేపట్టింది. కేంద్రం ఆమోదించకపోవడం వల్లే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ తొమ్మిదిని విడుదల చేసింది. హైకోర్టు స్టేపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

బీసీలకు రిజర్వేషన్లను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నదని పలు రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు చెప్తున్నాయి. అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలన్న బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి. లేదంటే పార్లమెంటులో బిల్లు ఆమోదించి రాజ్యాంగంలో తొమ్మిదో షెడ్యూల్‌లో బీసీ రిజర్వేషన్లను చేరిస్తే శాశ్వత పరిష్కారం లభిస్తుందని బీసీ మేధావులు సూచిస్తున్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లును ఆమోదించిన బీజేపీ కేంద్రంలో మాత్రం ఆ పని చేయకుండా అడ్డుకుంటుండడం గమనార్హం. ఇప్పుడు బీసీ రిజర్వేషన్లకు సంబంధించి బంతి కేంద్ర ప్రభుత్వంలో ఉన్నది. కేంద్రం ఆమోదిస్తేనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలవుతాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీకి తీసుకెళ్లాలని పలు రాజకీయ పార్టీలు కోరుతున్నాయి.

# రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా గన్ కల్చర్

**పూర్తిగా తగ్గిపోయిన పెట్టుబడులు**

**రాష్ట్రానికి రావాలంటేనే భయపడుతున్న పరిశ్రమలు**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్, **అక్టోబర్ 17 (జర్నలిస్ట్ వార్త )**



రేవంత్ రెడ్డి హయాంలో పెట్టుబడులు తగ్గడంతో పాటు, తెలంగాణకు గన్ కల్చర్ వచ్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నివేదికల ప్రకారం తమ హయాంలో కన్నా పెట్టుబడులు పూర్తిగా తగ్గిపోయాయని అన్నారు. బెదరింపులు, వసూళ్లే ఇందుకు కారణమని అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డిపై కేబినెట్ మంత్రి కుటుంబ సభ్యులే ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. మంత్రి కుటుంబ సభ్యుల ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే తుపాకీ పంపించారని, తమ్ముళ్ల కోసం ఫైల్స్ ఆపుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కేబినెట్ దండుపాళ్యం ముఠా మాదిరిగా తయారైందని ఎద్దేవా చేశారు. శుక్రవారం)తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వ్యాపారవేత్తలకు తుపాకులు పెట్టే సంస్కృతిని రేవంత్ హయాంలో తీసుకొచ్చారని ఆక్షేపించారు. రేవంత్‌రెడ్డి హయాంలో మాత్రం అవినీతి వాటాల కోసం కొట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పారిశ్రామికవేత్తలు, సినిమా ఇండస్టీ, కాంట్రాక్టర్లను కాంగ్రెస్ నేతలు బెదిరించి లొంగదీసుకుంటున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య అక్రమ సంబంధం ఉందని భావించాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి సన్నిహితులే తుపాకీ పెట్టి బెదిరించే పరిస్థితులు వచ్చాయని విమర్శించారు. రాష్ట్రంలో ఇంత జరుగు తుంటే కేంద్రం ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నల వర్షం కురిపించారు. దీనిపై కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఎందుకు నోరు మెదపటం లేదు..? అని నిలదీశారు. మంత్రుల పంచాయితీలు పరిష్కరించడానికే కేబినెట్ సమావేశాలు పెడుతున్నారని సెటైర్లు గుప్పించారు మాజీ మంత్రి హరీశ్‌రావు. కేబినెట్ భేటీలో మంత్రులు తిట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కేబినెట్ ఆరడజను వర్గాలుగా విడిపోయిందని దెప్పిపొడిచారు. రాష్ట్ర ప్రభుత్వం అతుకుల బొంతలాగా మారిందని స్వయానా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి హయాంలోని 23 నెలల్లో ఏం సాధించారని విజయోత్సవాలు జరుపుతారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దు కోవాలన్న చందంగా.. కాంగ్రెస్ నేతలు అందిన కాడికి దోచుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నీళ్లు, నిధుల వాటాలు సాధించామని అన్నారు. హ్యామ్ మోడల్‌పై బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణ జరుపుతామని హెచ్చరించారు. హ్యామ్ మోడల్ బోగస్ అని.. కమిషన్లు దండుకోవటానికే ఈ మోడల్ తీసుకువస్తున్నారని ఆరోపించారు. దీపావళికైనా హామీలు అమలు చేస్తారని ఎదురుచూసిన ప్రజలకు మళ్లీ నిరాశే ఎదురైందని మాజీమంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భారీ సరెండర్

రాయపూర్, **అక్టోబర్ 17 (జర్నలిస్ట్ వార్త )**
:మావోయిస్టు అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆశన్న సహా 208 మంది మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే-47 రైఫిళ్లు, 17 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు, 1 ఇన్సాస్ ఎల్ఎంజీ, 303 రైఫిళ్లు, 11 బీజీఎల్, నాలుగు కార్బైన్‌లు, 41 బోర్ షాట్‌గన్‌లు, పిస్తోళ్లు ఉన్నాయి. ఈ లొంగుబాటుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ మాట్లాడారు. ఇది ఛత్తీస్‌గఢ్‌కే కాదు దేశం మొత్తానికి చరిత్రాత్మకమైన రోజు. హింసను వీడి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మేం వారిని కోరుతూ వచ్చాం. ఇప్పుడు వారికి నైపుణ్యాలు కల్పించి, పునరావాసానికి ఏర్పాటు చేస్తాం అని వెల్లడించారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసిన గంటల వ్యవధిలోనే ఆశన్న లొంగుబాటు ప్రకటన వచ్చింది. ఇద్దరు అగ్రనేతలు పోరాటాన్ని వీడటంతో మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామం. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్‌వార్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వాసుదేవరావు ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్‌లో సెకండరీ విద్యనభ్యసించారు. కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్‌యూ)కు నాయకత్వం వహిస్తూ ఆ తర్వాత పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులోనే అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం వాసుదేవరావు వయసు 60 ఏళ్లు పైబడి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. కీలక దాడులకు ఆశన్న వ్యూహకర్త. దండకారణ్య సబ్‌జోనల్ బ్యూరో కార్యదర్శిగా రూపేశ్ పేరుతో వ్యవహరించిన ఆశన్న.. ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ సీఎం నేదురుమల్లి జనార్దనరెడ్డిలపై బాంబులు పేల్చి హత్యాయత్నం, 1999లో ఐపీఎస్ అధికారి ఉమేశ్‌చంద్ర హత్య, 2000లో నాటి హోంమంత్రి మాధవరెడ్డి హత్య లాంటి ఘటనలకు నేతృత్వం వహించినట్లు చెబుతారు.

# కార్పొరేట్ కి ధీటుగా ప్రభుత్వ స్కూళ్ళు

(మొదటి పేజీ తరువాయి)
సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, కళాశాల, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పన కోసం ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను కోరారు. తొలి దశలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌పై దృష్టిసారించాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్కూల్ తరహాలో తీర్చిదిద్దాలని చెప్పారు. ఆటస్థలం, అవసరమైన తరగతి గదులతో పాటు మంచి వాతావరణం ఉండేలా పాఠశాలలుం డాలని అన్నారు. ఇందుకు విద్యాశాఖ పరిధిలో ఉన్న స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. సరైన సౌకర్యాల్లేని పాఠశాలలను దగ్గరలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలానికి తరలించాలని కోరారు. నర్సరీ నుంచి నాలుగో తరగతి వరకు నూతన స్కూల్స్‌ను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని చెప్పారు.

# గుజరాత్‌లో కొలువుదీరిన కొత్త మంత్రివర్గం

(మొదటి పేజీ తరువాయి)
26 మంది సభ్యుల కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసింది. గవర్నర్ వీరితో ప్రమాణం చేయించారు. వారిలో క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య, గుజరాత్ ఎమ్మెల్యే రివాబా జడేజా కూడా ఉన్నారు. గురువారం ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా గుజరాత్ మంత్రులందరూ తమ రాజీనామాలను సమర్పించారు. వ్యవస్థాగత, రాజకీయ సవాళ్లను ఎదుర్కొనే లక్ష్యంతో రాష్ట్ర క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలనే ప్రణాళికలో భాగంగా ఈ రాజీనామా ప్రక్రియ చోటుచేసుకున్నట్లు పార్టీ నేతలు మీడియాకు వెల్లడించారు. గుజరాత్ అసెంబ్లీలో సభ్యుల సంఖ్య 182. నిబంధన ప్రకారం.. మంత్రుల సంఖ్య 27 వరకు ఉండొచ్చు. 1990లో రాజ్‌కోట్‌లో జన్మించిన రివాబా ఆత్మియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 2016 ఏప్రిల్ 17న భారత క్రికెటర్ రవీంద్ర జడేజాను వివాహం చేసుకున్నారు. 2019లో భాజపాలో చేరారు. 2022 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో జామ్‌నగర్ నార్త్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. రాజ్‌పుత్ వర్గానికి చెందిన ఆమె కమలదళంలో చేరడానికి ముందు 2018లో కర్ణిసేన మహిళా విభాగానికి చీఫ్‌గా వ్యవహరించారు.

# స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

(మొదటి పేజీ తరువాయి)
స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ సస్పెండ్ చేస్తూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఈ నెల 9 న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ జీవో ప్రకారమే ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే హైకోర్టు ఆ జీవోపై స్టే విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టకుండానే అత్యున్నత న్యాయస్థానం సైతం రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేయడంతో రిజర్వేషన్ల పంచాయితీ అగమ్యగోచరంగా మారింది. దీనితో స్థానిక ఎన్నికల ప్రక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. అటు ప్రభుత్వం నుంచి ఆర్డర్స్ రాకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. గురువారం సుప్రీంకోర్టు కూడా ఎన్నికలకు వెళ్లమని చెప్పింది కదా అంటూ వ్యాఖ్యానించింది. ఎన్నికలు పెట్టుకోవచ్చని ఓరల్‌గా మాత్రమే చెప్పిందని.. ఆర్డర్‌లో ఎక్కడా చెప్పలేదని ఎలక్షన్ కమిషన్ తరఫు న్యాయవాది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాశామని కోర్టుకు తెలిపారు. బీసీ రిజర్వేషన్లలను 42 శాతానికి పెంచుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చాం కాబట్టే దాన్ని సస్పెండ్ చేశాం. మళ్లీ రిజర్వేషన్లను గూర్చి ప్రభుత్వంతో చర్చించాకే రీ నోటిఫికేషన్ ఉంటుందని పేర్కొన్నారు. రెండు వారాల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును కోరడంతో తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

# నామినేషన్ దాఖలు చేసిన నవీన్ యాదవ్

(మొదటి పేజీ తరువాయి)
ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి పాల్గొన్నారు. నవీన్ యాదవ్ యూసుఫ్ గూడ నుంచి నామినేషన్ వేయడానికి భారీ ర్యాలీగా వెళ్లారు. ర్యాలీకి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర ముఖ్య నేతలు తరలివచ్చారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీ చేస్తుండగా.. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. అలానే బీఆర్ఎస్ పార్టీ నుంచి దివంగత నేత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత బరిలో నిలిచారు. ఈ ముగ్గురు జూబ్లీహిల్స్ నియోజకవర్గం స్థానికులు కావడంతో ఉపఎన్నిక ఆసక్తికరంగా మారింది. మాగంటి సునీత మినహా మిగిలిన ఇద్దరు అభ్యర్థులు గత కొన్ని ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే పోటీ చేస్తూ వస్తున్నారు. అయితే స్థానికంగా ఈ ముగ్గురికి గట్టి పట్టుంది. హైదరాబాద్ లోని యూసఫ్‌గూడకు చెందిన వ్యక్తి నవీన్ యాదవ్. ఈయన బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో డిగ్రీ పొందారు. ఆయన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ సిటీలో పేరున్న సోషల్ వర్కర్. నవీన్ యాదవ్ తొలిసారి 2014లో మజ్లిస్ పార్టీ తరపున జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కేవలం 9 వేల పైచిలుకు స్వల్ప ఓట్ల తేడాతో పరాజయం చవిచూశారు. 2018లో ఇక్కడి నుంచే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి..భారీగానే ఓట్లు సంపాదించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో చేరిన నవీన్ యాదవ్.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. అప్పటి నుంచి పార్టీలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. ఈక్రమంలో ముచ్చటగా మూడోసారి జూబ్లీహిల్స్‌లో పోటీ చేస్తున్నారు. ఈ సారి ఎలాగైనా గెలవాలనే దృఢ నిశ్చయంతో నవీన్ యాదవ్ ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ త్రోబాల్ అసోషియేషన్ కు రాష్ట్ర అధ్యక్షుడిగా నవీన్ యాదవ్ కొనసాగుతున్నారు. ఈ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ కు ఎంఐఎం మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది.

# పత్తిని కేంద్రమే కొనుగోలు చేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)
22 లక్షలకు పైగా రైతులు పత్తిని పండిస్తున్నారన్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందన్నారు. పత్తి రైతులు దళారుల చేతిలో పడి మోస పోవద్దని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చివరి క్వింటాల్ వరకు కొనుగోలు చేస్తుందని ప్రకటించారు. కొనుగోలు కేంద్రాలను మరో 12పెంచామని.. మొత్తం 122 కొనుగోలు కేంద్రాలు పని చేస్తున్నాయని తెలిపారు కేంద్రమంత్రి. పత్తి సాగు ఉత్పత్తిలో సంస్కరణలు తీసుకువస్తున్నామన్నారు. తొమ్మిది ప్రాంతీయ భాషల్లో పత్తి సాగుకు సంబంధించి కిసాన్ యాప్‌ను తీసుకొచ్చామని.. యాప్‌లో రైతులు నమోదు చేసుకుంటే.. స్లాట్ ద్వారా పత్తిని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చని అన్నారు. పత్తి శుద్ధి, రవాణా కోసం జిన్నింగ్ మిల్లులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ వల్ల పంట దిగుబడి డబుల్ అవుతుందని తెలిపారు. మహారాష్ట్ర అకోలా ప్రాంత ప్రజలు హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ చేస్తున్నారని.. హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్‌పై అవగాహన కోసం అవసరమైతే రైతులను మహారాష్ట్రకు తీసుకెళ్తామని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి మన రైతులు హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ చేసేలా పని చేస్తామన్నారు. కిసాన్ యాప్ దీపావళి నుంచి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పదేళ్లలో కనీస మద్దతు ధర వంద శాతం పెరిగిందన్నారు. నకిలీ విత్తనాల విషయంలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిస్తున్నాయని.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పీడీ యాక్ట్ పెట్టీ జైలుకు పంపుతున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు మెరుగ్గా ఉండాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**వేలేరు /అక్టోబర్17 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పీచరలోని సబ్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వేలేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం( పీహెచ్ సీ), పీచర లోని ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వేలేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. వైద్యులు సిబ్బంది ఎంతమంది ఉన్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ గదిని తనిఖీ చేసి మందుల నిల్వలను పరిశీలించారు.



మందులు సరిపోను నిల్వ ఉన్నాయా, ఎలా ఇండెంట్ చేస్తున్నారు, బీపీ, షుగర్, ఐరన్ పోలిక్ మాత్రలు ఇస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి ప్రతిరోజు ఎంతమంది వైద్య సేవల నిమిత్తం వస్తున్నారని, ఓపీతోపాటు ప్రతిరోజు ఎన్ని టెస్టులు చేస్తున్నారని కలెక్టర్ ఆరా తీశారు. బిపి, షుగర్ నిర్ధారణ పరీక్షలు ప్రతిరోజు ఎంతమందికి చేస్తుంటారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ, ఓపీ, అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో



పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది పనితీరు బాగుండాలని అన్నారు. ఫార్మసీలో సరిపోను మందుల నిల్వలను ఉంచాలన్నారు. అదేవిధంగా పీచరలోని సబ్ సెంటర్ ను తనిఖీ చేసి సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అక్కడ లేకపోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. దీనిపై వివరణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, మండల స్పెషల్ ఆఫీసరు. ఎం ఆర్ ఒ కోమి, ఆర్ ఐ సురేందర్,వేలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ మేఘన,కేజీబివి స్పెషల్ ఆఫీసర్ స్రవంతి తదితర అధికారులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు బీఆర్ఎస్ మద్దతు

### - బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి

**గణపురం/అక్టోబర్17 (జర్నలిస్ట్ వార్త):**



గణపురం/మండల బీఆర్ఎస్ పార్టీ పూర్తిమద్దతు ప్రకటించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపు మేరకు, భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశాలపై మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి శుక్రవారం బీసీ బంద్‌కు మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు మంజూరు చేయాలనే డిమాండ్‌తో చేపట్టిన రాష్ట్రవ్యాప్త బంద్ వారి హక్కుల కోసం, అభివృద్ధి కోసం కీలక కదలికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఉద్యమం ద్వారా బీసీ వర్గాల జీవన స్థాయిని మెరుగుపరచడం, సామాజిక ఆర్థిక భద్రతను కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వడం ప్రజా సంక్షేమం పట్ల పార్టీ బాధ్యతగా భావిస్తోందని ఆయన స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు న్యాయం జరగాలని, బంద్ శాంతియుతంగా, సక్రమంగా సాగాలని రాజకీయ పక్షాలన్నీ ఏకాభిప్రాయంతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# శ్రీ నాగలింగేశ్వరాలయం రెడ్డి గుడిని సందర్శించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### రెడ్డి గుడి స్థల సర్వే చేయమని అధికారులకు ఆదేశాలు





**గణపురం /అక్టోబర్ 17 (జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రంలోని కాకతీయులనాటి శ్రీ నాగ లింగేశ్వర స్వామి రెడ్డి గుడి ఆలయాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు . ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ ఆఫ్ స్టేట్ డైరెక్టర్ సందర్శించడం జరిగింది మొదటిగా ఆలయ అర్చకులు పానుగంటి భద్రయ్య వారిని సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది పూజ అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు మాట్లాడుతూ రెడ్డి గుడి ఆలయాన్ని భావితరాలకు అందించే విధంగా తీర్చిదిద్దుతామని తెలుపుతూ ఆలయ స్థల సర్వే చేయమని మండల ఎమ్మార్వో గారికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది ఉత్తర ముఖంగా ఉన్న శ్రీ నాగ లింగేశ్వర ఆలయం ఎంతో ప్రత్యేకత గాంచిన ఆలయంగా గుర్తింపు పొందే విధంగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# బీసీ బంద్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతు

### -కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్

**హుజురాబాద్/అక్టోబర్17 (జర్నలిస్ట్ వార్త):**




బీసీ సంఘాలు ఇచ్చిన తెలంగాణ బంద్ కు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ తరుపున మద్దతు తెలుపుతున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బీసీ డిక్లేరేషన్ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం అమలు చేసేందుకు ప్రభుత్వం తరపున అన్ని పూర్తి చేశామని,ఈ మేరకు ప్రభుత్వం ఇంటింటి కులగణన సర్వేను పక్కగా చేశామని,అనంతరం శాసనసభలో బీసీ బిల్లులను ఆమోదించామని,లోకల్ బాడీ ఎన్నికల్లో వాటిని అమలు చేసేందుకు ప్రత్యేక జీవో కూడా విడుదల చేశామని అన్నారు.కేంద్ర ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే గవర్నర్,రాష్ట్రపతి దగ్గరికి పంపిన బీసీ బిల్లులను వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు.బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి,ప్రభుత్వానికి మాత్రమే ఉందని దానికోసం కోర్టులో కూడా బలమైన వాదనలు వినిపించామనీ అన్నారు.

# హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో ఘనంగా అనస్తీషియా దినోత్సవం

**హుజురాబాద్/అక్టోబర్17 (జర్నలిస్ట్ వార్త):**



ఆధునిక వైద్యంలో కీలక పాత్ర వహించే అనస్తీషియా (మత్తు వైద్యం) ప్రాధాన్యతను వివరిస్తూ, హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం 'ప్రపంచ అనస్తీషియా దినోత్సవం'ను అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 16న ప్రపంచ వ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వాతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా అనస్తీషియా ఆవిష్కరణ చరిత్రను, వైద్యంలో మత్తు డాక్టర్ల పాత్రను వివరిస్తూ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్సలు, అత్యవసర పరిస్థితుల్లో రోగుల ప్రాణాలను కాపాడడంలో అనస్తీషియా నిపుణుల సేవలను పలువురు కొనియాడారు. అనంతరం, హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ (మత్తు డాక్టర్) డాక్టర్ నారాయణ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఆయన వైద్య సేవలకు, ఆసుపత్రి అభివృద్ధికి చేసిన కృషికి గుర్తింపుగా ఈ సన్మానం జరిగింది. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ%ౌ% ప్రపంచ అనస్తీషియా దినోత్సవం యొక్క చారిత్రక నేపథ్యాన్ని, ఈ వైద్య విధానం ఆవిష్కరణ తర్వాత శస్త్రచికిత్సల్లో వచ్చిన విప్లవాత్మక మార్పులను వివరించారు. "అనస్తీషియా అనేది కేవలం నొప్పిని తెలియకుండా చేయడమే కాదు, క్లిష్టమైన ఆపరేషన్లలో రోగి యొక్క ప్రాణాలను కాపాడే శక్తివంతమైన సాధన అన్నారు. మత్తు డాక్టర్లు కేవలం ఆపరేషన్ థియేటర్‌కే పరిమితం కాకుండా ఐసీయూ, అత్యవసర విభాగాల్లోనూ క్రిటికల్ కేర్ సేవలు అందిస్తారు," అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సోమశేఖర్, ఉమా, గ్లోరీనా, రెజీయన, జ్యోతి, సునీత, శివ, స్రవంతి తదితర వైద్య సిబ్బంది, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం

### -చిల్పూర్ ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ -.స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్ ఘన్ పూర్/అక్టోబర్ 17 (జర్నలిస్ట్ వార్త) :** ప్రస్తుతం దేశంలో అత్యధిక వారి ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని,వ్యవసాయానికి, రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందనిమాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. చిల్పూర్ మండలంలోని మల్కాపూర్, చిల్పూర్ మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈసందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా క్లినింగ్ మిష న్, మయిస్చర్ మిషన్, త్రాగు నీరు, విద్యుత్ లైట్లతో పాటు తదితర ఏర్పాట్లు చేయాలని నిర్వహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకు లు



ఎవరికీ ఒక్క రూపా యి కూడా ఇవ్వకూడదని ఎవరైనా డబ్బులు అడిగితె తనదృష్టికి తీసుకురావాల ని అన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకోవాలని,దళారుల వద్దకు వెళ్లి నష్ట పోవద్దని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొవాలని, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మాలని కోరారు. నియోజకవ ర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాని వివరించారు. చిల్పూర్ దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. దింతో ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు భక్తులకు మెరుగైన వస తులు కల్పించనున్నట్లు వెల్లడించారు. కొత్తగా ఏర్పడి న చిల్పూర్ మండలంలో మండల కార్యాలయల కంప్లె క్స్ నిర్మాణం,చిల్పూర్ ఆలయఅభివృద్ధి చేయడంతన బాధ్యత అని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో చిల్పూర్ దేవలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావణ్య , ఆర్డీవో, తహసీల్దార్, ఎంపిడివో, ఏఈవో, డిపిఎం, ఎపిఎం, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధు లు, నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ మాస ముగింపు మహోత్సవాలు

**స్టేషన్ ఘన్ పూర్/అక్టోబర్ 17 (జర్నలిస్ట్ వార్త) :** మండలంలోని జిట్టగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ని జిట్టెగూడెం అంగన్వాడి సెంటర్ లో,గాలిగుట్టతండా అంగన్వాడి సెంటర్లో శుక్రవారం అంగన్వాడి టీచర్లు రంగమ్మ, ప్రణావతి ఆధ్వర్యంలో పోషణ మాస ముగిం పు మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అంగన్వా డి సెంటర్ల ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాల్లో భాగం గా ఆరోగ్యకరమైన వంటకాలపై సమావేశం నిర్వహిం చి, పౌష్టికా అనుబంధ ఆహారాల వంటకాల పోటీ లు నిర్వహించారు. అంగన్వాడికేంద్రాల్లో గర్భిణీలు,తల్లుల తో, శిశువులు,చిన్న పిల్లల పోషణ పై సలహా సమావే శాలు నిర్వహించారు. చిరు ధాన్యాల పై, పౌష్టికాహార పదార్థాలవినియోగంపై అవగాహనకల్పించడం జరిగిం ది. కిశోర బాలికల కోసం రక్తపరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా అంగన్వాడి టీచర్లు రంగమ్మ,




ప్రణావతి మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటా రని సమతుల ఆహారంతో సంపూర్ణఆరోగ్య సమసమా జం రూపు దిద్దుకుంటుందని అన్నారు. పోషణ మాస మహోత్సవాల్లో ప్రతిఇంటిని సందర్శించి పోషణలోపం ఉన్న గర్భిణీలను, తల్లులను,చిన్నారులను గుర్తించి ఆరోగ్య వంతులుగా చేయడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిర క్షణకు చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు. చిరుధాన్యా ల పై, పౌష్టికాహార పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఆరోగ్యసమస్యలను గుర్తించి ఆరోగ్య వంతులుగా చేయడం ఈ కార్యక్ర మ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్ష ణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ ఆహారం మొదలు పెట్టడం,అందుబాటులోదొరికే ఆహారపదార్థాలు,మొల కెత్తిన విత్తనాలు తినాలని అన్నారు. చిరుధాన్యాలు రోజు తినాలని, అందుబాటులో దొరికే ఆకుకూరలు, తాజా కూరగాయ లు తినాలని అన్నారు. ఈ పోషణ మాస ఉత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సమా వేశంలో అంగన్వాడిటీచర్లు రంగమ్మ ప్రణావతి,గర్భిణీ లు, తల్లులు, ఆశా కార్యకర్తలు, చిన్నారులు తదితరు లు పాల్గొన్నారు.

# తల్లి ఆరోగ్యం = బిడ్డకు శ్రీరామ రక్ష

### భూపాలపల్లి శాసన సభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు





**భూపాలపల్లి/అక్టోబర్ 17(జర్నలిస్ట్ వార్త):** మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పోషణ మాస ముగింపు ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి భూపాలపల్లి శాసన సభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనంతో ప్రారంభించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో భూపాలపల్లి 4వ స్థానంలో నిలిచినందుకు శాఖ సిబ్బందిని అభినందించారు. చిన్నారులు వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా పెరగడం కోసం అంగన్‌వాడి సిబ్బందికి పెద్ద బాధ్యత ఉందని గుర్తు చేశారు. ఇంట్లో మునగ, కరివేపాకు వంటి ఆకు కూరలు ఉపయోగించాలన్న సూచనతో పాటు, గర్భిణీ తల్లులకు తగిన పోషకాహారం అందించాలనీ, మహిళల్లో ఆహార అలవాట్లపై చైతన్యం పెంపొందించాలనీ తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, నెల రోజుల పాటు నిర్వహించిన పోషణ మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించినందుకు సిబ్బందిని అభినందించారు. పోషణ లోపం ఉన్న చిన్నారులను గుర్తించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడం ముఖ్యమని, అంగన్‌వాడి కేంద్రాలను పిల్లల అభివృద్ధి కేంద్రాలుగా, ప్రీ స్కూల్‌లుగా మార్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రమంలో చిన్నారులకు బాలామృతం, న్యూట్రిషన్ సప్లిమెంట్లు, గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. పాటిస్తూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఈఓ రాజేందర్, మెప్మా పీడీ రాజేశ్వరి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

RNI NO: TELTEL/2023/87607

## నేడు బి.సి సంఘాలు తలపెట్టిన బంద్ ను విజయవంతం చేయండి.: భాజపా




**సత్తుపల్లి/అక్టోబర్17(జర్నలిస్ట్ వార్త):** భారతీయ జనతా పార్టీ పట్టణ, మండల అధ్యక్షుల బాణోతు విజయ్,సాలి శివకృష్ణ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు పట్టణంలో ని ఉన్న కళాశాలల, పాఠశాలల ప్రిన్స్ పాల్స్ ను యాజమాన్యాల వారిని కలిసి బంద్ కు మద్దతు ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు మాట్లాడుతూ బీజేపీ పార్టీ,బి సి సంఘాలు తలపెట్టిన బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, అన్ని కళాశాలల, పాఠశాలల యాజమాన్యాలను కలవడం జరిగిందని, వారు పాజిటివ్ గా స్పందిస్తూ బి,సి లకు మద్దతుగా తాము బంద్ కు సహకరిస్తామని అన్నారని, అంతేగాక పట్టణంలోని సినిమా థియేటర్లు, రెస్టారెంట్లు,వాణిజ్య సముదాయాలు,వర్తక సంఘాల వారందరు కూడా బంద్ కు సహకరించాలన్నారు. బి.సి రిజర్వేషన్స్ కు బీజేపీ మద్దతు ఇస్తుందన్నారు. రేపు బంద్ విజయవంతం చేయటంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బీజేపీ శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొనబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్,జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల వీరంరాజు,జిల్లా కార్యదర్శి పాల నాగ సురేంద్ర రెడ్డి , మాజీ కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్,మాజీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ సభ్యులు పరసా రాంబాబు,జిల్లా కౌన్సిల్ సభ్యులు రహమతుల్లా,టౌన్ ప్రధాన కార్యదర్శి మంద శివ యాదవ్,రూరల్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ,టౌన్ కార్యదర్శి జోనబోయిన కార్తీక్ యాదవ్,సీనియర్ నాయకులు,మన్నేన నరసింహమూర్తి, వసంతరావు,మెరుగు శేషగిరిరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలు సాగు తో అధిక ఆదాయం..

### జిల్లా ఉద్యాన అధికారి ఎం వి మధుసూదన్





**సత్తుపల్లి/అక్టోబర్17(జర్నలిస్ట్ వార్త):** వ్యవసాయ పంటలతో నష్టపోతున్న రైతులు ఉద్యాన పంటలు సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందాలని జిల్లా ఉద్యాన అధికారి ఎం.వి.మధుసూదన్ తెలిపారు. వెంసూర్ మండలంలోని రాయుడుపాలెం గ్రామంలోని రైతు కలపాల శ్రీనివాసరావు నిమ్మ తోటను సత్తుపల్లి ఉద్యాన అధికారి శ్రావణితో కలసి పరిశీలించారు. చీడ-పీడల నివారణ, తోట యాజమాన్యం గురించి రైతులతో మాట్లాడారు. అదే విధంగా సత్తుపల్లి మండలం లో సూరిసెట్టి సూర్యనారాయణ అని కూరగాయలు పండించే రైతు క్షేత్రం పరిశీలించి, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన లో భాగంగా సిమెంట్ పోల్స్ వేసి తీగ పంటల సాగు లాభదాయకం అని ఎకరాకు లక్ష వరకు సబ్సిడీ పొందవచ్చునని తెలిపారు. ఆయిల్ పామ్, డ్రిప్ రాయితీలను వినియోగించుకోవాలని రైతులను కోరినారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

## ప్రగతి రథచక్ర అవార్డులలో సత్తుపల్లి డిపో ఉద్యోగులు

### కరీంనగర్ జోన్ ఈడి సోలోమన్, రీజనల్ మేనేజర్ ఏ సరిరాం చేతుల మీద అవార్డుల స్వీకరణ అభినందించిన డిపో మేనేజర్ ఊటుకూరి. సునీత.



**సత్తుపల్లి/అక్టోబర్ 17(జర్నలిస్ట్ వార్త):** రెండవ త్రైమాసిక ప్రగతి రథచక్ర అవార్డుకు ఎంపికైన సత్తుపల్లి డిపో ఉత్తమ ఉద్యోగులకు ఖమ్మంలో కరీంనగర్ జోన్ ఈడి సోలోమన్ , ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరాం అవార్డులను అందించారు. ఖమ్మం రీజియన్ పరిధిలో ఉన్న డిపోలలో రెండవ త్రైమాసిక ప్రగతి రథచక్రా అవార్డులను ఖమ్మం బస్టాండ్ నందు ఉత్తమ ఉద్యోగులకు అందించారు. సత్తుపల్లి డిపో నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన అన్ని కేటగిరీల ఉద్యోగులకు ఈడి సోలోమన్ మరియు రీజినల్ మేనేజర్ ఏ సరిరాం, సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి. సునీత సమక్షంలో వారి సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. సత్తుపల్లి డిపో నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారు వివరాలు అన్ని కేటగిరీలలో(1) జి. బాలరాజు ఇ 826808 కండక్టర్ (2) జి. విజయ రాణి ఈ 826374 కండక్టర్ (3) కె. ఉపేందర్ ఈ 827293 టీమ్ డ్రైవర్ (4) కె.ఎం . కృష్ణ బ్యాడ్జి నెంబర్ 635 పి హెచ్చి డ్రైవర్ ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఖమ్మం రీజియన్ స్థాయిలో సత్తుపల్లి డిపోను ముందంజలో ఉండే విధంగా కృషి చేసి ఉత్తమ ఉద్యోగులకు ఎంపికైన ఉద్యోగులను డిపో మేనేజర్ ఊటుకూరి. సునీత ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు .

## బీసీ రిజర్వేషన్ కోసం నేడు జరిగే బంద్ ను జయప్రదం చేయాలి

### ... బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్



**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్ 17 (జర్నలిస్ట్ వార్త) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు శనివారం 18న జరిగే బంద్ ను జయప్రదం చేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో దేవేందర్ మాట్లాడుతూ బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9 ని హైకోర్టు కొట్టి వేసిందని, ఈ నేపథ్యంలో రాష్ట్రంలో బీసీ సంఘాల ఐక్యవేదిక రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూ ల్ లో ఈ రిజర్వేషన్లు చేర్చడం ద్వారా దీన్ని సాకారం చేయాలని డిమాండ్ తో ఈ నెల18న రాష్ట్ర బంద్ కి పిలుపునిచ్చిందని,న్యాయబద్ధమైన ఈ బంద్ పిలుపు కు రాష్ట్రంలోని రాజకీయపార్టీలు ప్రజాసంఘాలు కుల సంఘాలు మద్దతు ఇచ్చి ఐక్యంగా పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని కోరారు .కేంద్ర ప్రభుత్వ ఈ న్యాయమైన డిమాండ్ ని రాజ్యాగంలో లో తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వే షన్లు అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన ఇటు రాష్ట్రగవర్నర్ కానీ అటు కేంద్ర ప్రభుత్వ గానీ పట్టించుకోవడం వల్ల నోటి కాడి ముద్దని లాగేస్తు న్నట్టు గా బీసీ ప్రజలు నేడు భావిస్తున్నారని అన్నారు. నేడు18 న జరిగే బంద్ కు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలుసంఘాలు సంస్థలు మేధావులు యువకు లు, విద్యార్థులు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజే యాలని కోరుతున్నాను.

## ద్విచక్ర వాహనాన్ని దొంగిలించిన గుర్తు తెలియని వ్యక్తులు

### -కెమెరాలో రికార్డు అయిన దొంగ తనం దృశ్యాలు




**రాయపర్తి/అక్టోబర్ 17(జర్నలిస్ట్ వార్త):** పార్కు చేసిన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. ఈ సంఘటన మండలంలోని మైలారం గ్రామంలో చోటు చేసుకుంది. మైలారం గ్రామానికి చెందిన సంధి వంశీధర్ రెడ్డి తన ద్విచక్ర వాహనాన్ని జగనాథపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల కిరణ దుకాణం పార్క్ చేసి వ్యక్తి గత పనుల కోసం వెళ్లి వచ్చి చూడగా శుక్రవారం ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు తెలిపారు. ఈ దొంగతనం దృశ్యాలు సిసి కెమెరాలలో రికార్డ్ అయ్యాయి. బాధితునీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం




**రాయపర్తి/అక్టోబర్ 17(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని జయరాం తండ(ఎస్) గ్రామంలో శుక్రవారం విద్యుత్ అధికారులు పొలంబాట కార్యక్రమం ఏడిఈ నటరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఈ నటరాజ్ గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాలలో 6 పోలు లో లెవల్ రోడ్ క్రాస్ వేయడం జరిగిందని తెలిపారు. రైతులు ఏవైనా విద్యుత్ సమస్యలు ఉంటే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించుకోవాలని అన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే పొలంబాట కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైన్ మెన్ శ్రీను, శ్రీకాంత్ పురుషోత్తం, సురేందర్, వెంకన్న,రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత



**రాయపర్తి/అక్టోబర్ 17(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కోలనుపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన ఇంగోజు లింగమ్మ,కొండాపురం గ్రామానికి చెందిన ఎండీ యాకుబ్ పాషా,ఎండీ నజిమా ఇటీవల అనారోగ్యలతో మరణించగా శుక్రవారం బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ బి ఆర్ ఎస్ నాయకులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డి పంపించిన 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ లను వేరు వేరుగా అందజేశారు. అనంతరం కోడాపురం గ్రామానికి చెందిన గద్దల సంతోష్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధిలు గజవెల్లి ప్రసాద్,ఎండీ యూసఫ్, సంకినేని ఎల్లస్వామి,పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ చిట్యాల వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు వంగాల నర్సయ్య,తోట నర్సింగం, తోట యోగనందు,తదితరులు పాల్గొన్నారు.

## ఆహారంతో నే ఆయుషు, ఆరోగ్యం

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ మల్లం నవీన్



**నర్సంపేట/అక్టోబర్ 17(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో రసాయన శాస్త్ర విభాగం, క్యాట్కో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవం విద్యార్థులకు అవగాహన సదస్సు ఈ కార్యక్రమానీ ఉద్దేశించి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ మన యొక్క ఆహారపు అలవాట్లే మన యొక్క జీవనశైలిని మన ఆరోగ్యాన్ని ప్రతిబింబిస్తాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లు కూడా మారుతున్నాయని అది ఆరోగ్యం పై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని. విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన పెంచుకోవాలని మెరుగైన ఆహారం మెరుగైన భవిష్యత్తు కోసం చేయి చేయి కలుపుదాం అనే నినాదాన్ని చాటారు. క్యాట్కో ఉపాధ్యక్షులు, జిల్లా వినియోగదారుల సంక్షేమ అధ్యక్షులు ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ మనం తినే ఆహారంలో రసాయనాల వాడకం రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్నాయని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఉత్పత్తిని అందించే ఉద్దేశంతో, అధిక లాభాల ఆశతో కల్తీ ఆహారాన్ని ప్రజలపై రుద్దుతున్నారని, విద్యార్థులు అవగాహన కలిగి ప్రజలను అవగాహన కల్పించాలని అందుకే తమ సంస్థ విద్యార్థులను సోల్జర్ గా ఎన్నుకుందని ప్రజలను సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లించి రసాయన వాడకాలం తగ్గించి ప్రజల యొక్క ఆరోగ్యాన్ని కాపాడడానికి విద్యార్థులతో పేర్కొన్నారు. కార్యక్రమంలో రసాయన శాస్త్రం అధిపతి డాక్టర్ కందాల సత్యనారాయణ తో పాటు కళాశాల అధ్యాపకులు మరియు స్వచ్ఛంద సంస్థ సభ్యులు గిరగాని సుదర్శన్ గౌడ్, బండ్ల కాళిదాసు, అనేగు సుదర్శన్ రెడ్డి, బెజ్జంకి ప్రభాకర్, బోయిని వెంకటస్వామి విద్యార్థులతో తమ యొక్క స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను పంచుకున్నారు.

## మిరాకిల్ మైండ్స్ పాఠశాల విద్యార్థుల విజ్ఞాన యాత్ర...





**సత్తుపల్లి/అక్టోబర్ 17(జర్నలిస్ట్ వార్త):** పట్టణ పరిధిలోని మిరాకిల్ మైండ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ప్రాథమికంగా విద్యను ప్రారంభించిన (యూ.కే.జీ) విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం క్షేత్ర పరిశీలన ఏర్పాటు చేశారు. అధ్యాపక బృందం చిన్నారి విద్యార్థులను ప్రభుత్వ కార్యాలయాలు 1. పోలీస్ స్టేషన్ 2. ఫైర్ స్టేషన్ 3. పోస్ట్ ఆఫీస్4. మున్సిపల్ ఆఫీస్ సందర్శింపజేసి అధికారుల విధులను వివరించారు. విద్యతోపాటు భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలకు ఏ అధికారిని సంప్రదించాలి అనే విషయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రత్నాకర్ మాట్లాడుతూ మీరాకిల్ మైండ్స్ విద్యార్థులను విద్యతోపాటు అన్ని రంగాల్లో ప్రథమలుగా చేయడమే ఉద్దేశంగా పెట్టుకున్నామని దానిని సాధించడానికి అధ్యాపక బృందంతో కలిసి శ్రమిస్తున్నట్లు తెలిపారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పామాయిల్ నర్సరీ సాగుపై రైతులతో ముఖాముఖి సమావేశం



**భద్రాద్రి కొత్తగూడెం/అక్టోబర్ 17(జర్నలిస్ట్ వార్త):** ఆధునిక పద్ధతుల్లో ఆయిల్ ఫెడ్ నర్సరీ సాగులో విత్తనాలు నాటడం మరియు రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, జ్ఞానోడర్మా పామాయిల్ రైతులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నందున, విత్తన దశలోనే సమగ్ర చర్యలు తీసుకోవాలి అని సూచించారు.

మలేషియా, ఇండోనేషియా లోని మొక్క నాటే పద్ధతులను తెలంగాణలో కూడా అనుసరిస్తున్నామని, పామాయిల్ అనుబంధ రంగాల ఆదాయం రైతులకు చేరాలని చెప్పారు. తెలంగాణ వాతావరణం పామాయిల్ సాగుకు అనుకూలంగా ఉందని, రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల సాగు అవకాశముందని పేర్కొన్నారు. 45 లక్షల ఎకరాల పత్తి పంటల వల్ల రైతులు భారీ నష్టపోయారని, అలాగే మొక్కజొన్న రైతులు ఆశించిన లాభాలు పొందలేదని మంత్రి గుర్తు చేశారు. భవిష్యత్‌లో ఆయిల్ ఫెడ్ నర్సరీ నుండి నాణ్యమైన మొక్కలు రైతులకు అందించే సాంకేతిక పరిజ్ఞానం వాడతామని చెప్పారు. సిద్దిపేట ఫ్యాక్టరీలో రాష్ట్రం మొత్తం పండించిన పామాయిల్ పంటను క్రషింగ్ చేసే సామర్థ్యం ఉందని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు పామాయిల్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసి ఆయిల్ ఫెడ్ బలోపేతం చేయాలని చెప్పారు. అశ్వారావుపేట హార్ట్ కల్చర్‌లో 250 ఎకరాల్లో అన్ని రకాల పంటలు వేసి రైతులకు శాస్త్రీయ విధానాలు తెలియజేసేలా ఏర్పాటు చేస్తారు. భవిష్యత్‌లో హైబ్రీడ్, నాణ్యమైన విత్తనాలు అశ్వారావుపేట నర్సరీ నుండి రైతులకు అందించబడాలని, పామాయిల్ సాగులో అంతరపంటలను కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇథనాల్‌లో ఆయిల్ కలపడం ద్వారా రైతులకు అదనపు లాభాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. పామాయిల్ కోసం 25 వేలు మద్దతు ధరను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆయిల్ ఫెడ్ సిబ్బంది తోటల పెరుగుదల, ఓఇఆర్ పెంపు, రైతుల కోసం అన్ని విధాలా అండగా ఉండాల్సిన అవసరం ఉన్నట్టు తెలిపారు.

# చీఫ్ జస్టిస బిఆర్ పై దాడి చేసిన వ్యక్తి పై
# కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి





## ఎమ్మార్పీఎస్ డిమాండ్

**నేలకొండపల్లి/అక్టోబర్17(జర్నలిస్ట్ వార్త):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నేలకొండపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్షులు. మాదాసు వెంకన్న మాదిగ,అధ్యక్షతన తాసిల్దార్ కార్యాలయ ముందు మహా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎం ఆర్ పి ఎస్ అనుబంధ సంఘాల. ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కందగట్ల. విజయ్ మాదిగ, పీహెచ్పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సామినేని. భవాని చౌదరి,యొక్క ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ బి ఆర్ గవాయి ,పై జరిగిన దాడి భారత రాజ్యాంగంపై ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావిస్తూ ఈ దాడిని ఖండిస్తూ 79 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఎంతోమంది సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా ఉన్నారు వారి ఎవరి మీద జరగని దాడి గవాయి ,మీద జరగటం ముమ్మాటికి గవాయి దళితులు కావటం వలనే ఈ దాడి జరిగిందని సిజెఐ గవాయి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా రిజర్వేషన్ ప్రకారం పదవి చేపట్టలేదని ఉన్నతమైన విద్యాభ్యాసం చేయటం వలన జ్ఞానం వల్లనే ఉన్నతమైన విద్యావంతులు కావడం వలనే భారత రాజ్యాంగం పట్ల అపారమైన మేధస్సు కలిగి ఉండటం వలననే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారని భారతదేశ ప్రథమ పౌరునిగా ప్రమాణ స్వీకారం చేయాలన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి,సమక్షంలోనే ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంటుందన్నారు. అలాంటి వ్యక్తిపై బూటుతో దాడి చేయడం అంటే భారత రాజ్యాంగం పైన దాడి చేసినట్లు సనాతన ధర్మం పేరుతో ఇలాంటి పాశవికమైన అనాగరిక చర్యకు పాల్పడిన వ్యక్తిపై సీనియర్ జడ్జిలతో విచారణ జరిపించలని ప్రభుత్వం సుమోటో కేసుగా తీసుకొని అతనిపై కఠినమైన చర్య తీసుకుని. శిక్షించాలని వారికి విధించాలని తెలిపారు. శిక్ష భవిష్యత్తులో ఇలాంటి సంఘటనల వెనక ఉన్న వారిని ఈ దాడికి కారకులైన వారిని కేంద్ర ప్రభుత్వం మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావతం కాకుడ సుప్రీంకోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**తల్లాడలో......**

శుక్రవారం తల్లాడ మండలం తాసిల్దార్ కార్యాలయం నందు ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో జస్టిస్ గవాయి పై బూటుతో జరిగిన దాడిని ఖండిస్తూ తల్లాడ ఎమ్మార్వో ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ మండల అధ్యక్షులు బ్రదర్ ఇశ్రాయేలు , సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ తొలి ఉద్యమకారుడు నారపోగు ప్రసాద్ బాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మండల ఇంచార్జ్ తోళ్ల సురేష్ మాదిగ విహెచ్పిఎస్ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కట్టెకోల వెంకటేశ్వర గౌడ్ , ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ పొట్ట పెంజర. బాలస్వామి మాదిగగారు తోళ్ల వెంకన్న మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు రాయబారపు గురవయ్య మాదిగ పులిపాటి ప్రకాష్ సమాచారకు చట్టం జిల్లా ఇంచార్జ్ కట్టెకోల నరసయ్య గౌడ్ సీనియర్ జర్నలిస్ట్ మారేపల్లి రాందాస్ మాదిగ తోళ్ల వీరస్వామి మాదిగ కుక్కల సుధాకర్ శ్రీకాంత్. సిసింద్రీ. చారి. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# తిరువూరు మండల తహాశీల్దార్ సస్పెండ్..



**తిరువూరు/అక్టోబర్ 17(జర్నలిస్ట్ వార్త,:** తిరువూరు మండల తహశీల్దారును విధుల నుండి తొలగించినట్లు శుక్రవారం ఆదేశాలు అందాయి, తిరువూరు మండల తహశీల్దారు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎం ఉదయభాస్కర్ ను అవినీతి ఆరోపణల పై విధులనుండి తొలగించినట్లుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడంతో ఉన్నత అధికారులు దృష్టికి చేరడం వలన నిశ్చితంగా పరిశీలించిన ఉన్నత అధికారులు వెంటనే తగు విచారణ జరిపి నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ప్రజలకు సేవ చేసే విషయంలో కానీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విషయంలో కానీ ఏ అధికారైన అవినీతికి పాల్పడితే శిక్ష తప్పదు అంటూ జిల్లా ఉన్నతాధికారుల నుండి సంకేతాలు వెలుబడుతున్నాయి.ఆయన స్థానం లో అదే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహశీల్దారు వై.నాగమణిని ఫుల్ ఆడిషనల్ ఇంచార్జి తహశీల్దారు గా నియమించటం జరిగింది.ద

### చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను
# త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ఆదేశం**

**భూపాలపల్లి /అక్టోబర్ /17 జర్నలిస్టు వార్త**




శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులు, మెగా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సేకరణ, మ్యుటేషన్, పరిహార చెల్లింపులు, ప్రాజెక్టు పనుల పురోగతిపై శాఖల వారీగా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, న్యాయంగా భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని పేర్కొన్నారు.సమావేశంలో ప్రాజెక్టు సంబంధిత ఫీల్డ్ స్థాయి సమస్యలను అధికారుల ద్వారా సమీక్షించి, తక్షణ పరిష్కార చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సమీక్షా సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి కుసుమ కుమారి, ఇరిగేషన్, కాటారం, మహాదేవ పూర్ తహసీల్దార్లు నాగరాజు, రామారావు, కాటారం డిటి రామ్మోహన్, మెగా కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలలో ఘనంగా దీపావళి సంబరాలు...

**సత్తుపల్లి/అక్టోబర్17(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి లోని స్థానిక గుదిపాడు రోడ్ లో ఉన్న త్రివేణి పాఠశాలలో వెలుగులకు ప్రతీక అయిన దీపావళి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని వివిధ రకాల దీపాలను తయారుచేసి వెలిగించి పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సరిత మాట్లాడుతూ ముందుగా అందరకి దీపావళి శభాకాంక్షలు తెలియజేసి దీపావళి అనే పండుగ చెడు పై మంచి, చీకటి పై వెలుగు సాధించిన విజయానికి జరుపుకొనే ముఖ్యమైన పండుగని, పండుగ విశిష్టత ను తెలియజేసి, ఈ దీపావళి అందరి జీవితాలలో వెలుగులు నింపాలని అన్నారు. అదేవిధంగా దీపావళి రోజు పిల్లలు



బాణసంచా కాలుస్తున్నప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలంటూ పలు జాగ్రత్తలు,సూచనలు విద్యార్థిని విద్యార్థులు కి తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, క్యాంపస్ ఇన్చార్జి వంశీ, హైస్కూల్ అకడమిక్ ఇన్చార్జి పవన్ కుమార్, మరియు కిడ్స్ ఇన్చార్జి శ్రీ పద్మ పాల్గొన్నారు. త్రివేణి విద్యాసంస్థలు డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర



చౌదరి, సి ఆర్ ఓ మురళీకృష్ణ విద్యార్థిని విద్యార్థులకు దీపావళి శభాకాంక్షలు తెలిపారు.

# బిసి రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు- సిపిఎం



**తల్లాడ/అక్టోబర్17(జర్నలిస్టు వార్త):**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు విషయం లో శాసనసభలో ఏకగ్రీవ బిల్లును రూపొందించి కేంద్రానికి పంపించిన ఆరు నెలలైనా కానీ రాష్ట్రపతి నుంచి ఎలాంటి ఉత్తర్వు రాలేదని, దీనిపై హైకోర్టు సుప్రీంకోర్టులలో ఎలాంటి తీర్పు రాకపోవడంలో బీసీలలో గందరగోళ పరిస్థితి నెలకొంది అని, దీనిపై కేంద్ర ప్రభుత్వం మండివైఖరి నీ వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కు మెమొరండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపికి 8 మంది ఎంపీలు ఇద్దరు మంత్రులు 8 మంది ఎమ్మెల్యేలు ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని కానీ వారి వల్ల తెలంగాణ రాష్ట్రానికి బీసీలకు ఎటువంటి న్యాయం జరగటం లేదని వారు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి బీసీ రిజర్వేషన్లు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మరియు ఇక్కడ బిజెపి బీసీలకు మద్దతుగా అని చెబుతూ కేంద్రంలో మాత్రం బీసీ బిల్లును అడ్డుకుంటుందని అన్నారు రేపు జరిగే తెలంగాణ బీసీ సంఘాల బంద్ కు సిపిఎం పార్టీ తల్లాడ మండల కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ నాయకులు నల్లమోతు మోహన్ రావు పులి కృష్ణయ్య కళ్యాణ కృష్ణయ్య రాజు బోయిన సైదులు చల్ల నాగేశ్వరావు సత్తెనపల్లి నరేష్ షేక్ మస్తాన్ గుంటుపల్లి వెంకటయ్య నన్నేసాహెబ్ పులి వెంకట నరసయ్య మూల కృష్ణయ్య సిపిఐ మండల కార్యదర్శి ఓర్సు రమేష్ తదితరులు పాల్గొన్నారు

### అన్నారు గూడెం గ్రామంలో ఎల్.వి. ప్రసాద్
# ఐ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**తల్లాడ/అక్టోబర్ 17(జర్నలిస్టు వార్త):** అన్నారు గూడెం గ్రామంలో శుక్రవారం ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ నవభారత్ ఐ సెంటర్ వారి సౌజన్యంతో, తల్లాడ విజన్ టెక్నీషియన్ శ్రీమతి వినోద ఆధ్వర్యంలో, గ్రామస్థుల సహకారంతో ఉచిత కంటి పరీక్ష శిబిరం ఘనంగా నిర్వహించబడింది.

ఈ శిబిరంలో గ్రామ ప్రజల నుండి 150 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా, 100 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు, గ్రామస్థులు, మా గ్రామాన్ని ఎన్నుకొని సేవలందించిన ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్‌కి మరియు వారి డాక్టర్ల బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

**ఈ శిబిరంలో సేవలందించిన ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ బృంద సభ్యులు:**

-అడ్మినిస్ట్రేటర్ శ్రీ దేవి చంద్రరావు-విజన్ సెంటర్ కోఆర్డినేటర్ శ్రీ సాయి తేజ-విజన్ టెక్నీషియన్



శ్రీమతి రాయపాటి వినోద, శ్రీమతి స్నేహ చైతన్య విజయలక్ష్మి-ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీమతి జ్యోతి సారిక గ్రామస్థులకు సేవలు అందించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆ.పతి వెంకట రామారావు, దొడ్డ శ్రీనివాసరావు, ఎల్లంకి వెంకటేశ్వర్లు, చింతల నరేష్, గాదె కృష్ణారావు,పెరిక కిరణ్,తమ్మిశెట్టి కృష్ణ, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, తంబళ్ల రమేష్, పంచాయతీ సిబ్బంది, గ్రామ వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీసీ హక్కుల సాధనలో మేదరి కులస్తులు తమ గళం వినిపించాలి...

**నేడు జరిగే బంధు కార్యక్రమాని విజయవంతం చేయాలి**

**వరంగల్ జిల్లా మేదరి సంఘం. కార్యదర్శి దీకొండ ఉపేందర్**

**వర్ధన్నపేట /అక్టోబర్ 17(జర్నలిస్ట్ వార్త)::** బీసీ హక్కుల సాధనలో మేదరి కులస్తులు తమ గళం వినిపించాలనివరంగల్ జిల్లా మేదరి సంఘం కార్యదర్శి దీకొండ ఉపేందర్ అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు సాధించడం కొరకు నేడు తెలంగాణ రాష్ట్ర బంద్ కు వివిధ రాజకీయ పార్టీలు బీసీ సంఘాలు పిలుపునిచ్చాయని, ఇబ్బందు కార్యక్రమానికి మేదరి కులస్తులందరూ హాజరై తమ గళం వినిపించాలని సూచించారు. మేదరి కులానికి రావాల్సిన వాటా వచ్చేంత వరకు పోరటానికి సిదం కావాలని పిలుపునిచ్చారు. బిసి రిజర్వేషన్లు సాధించుట కొరకు బందులో రాష్ట్ర మేదరి బంధువులందరికీ పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు.



# చిన్న కాళేశ్వరం భూ సేకరణ: కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులు వద్ద ఆదేశాలు

**భూపాలపల్లి/అక్టోబర్ 17(జర్నలిస్ట్ వార్త)::**చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ ప్రక్రియను తక్షణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులు వద్ద శుక్రవారం స్పష్టంగా ఆదేశించారు. ఈ సందర్భంగా ఐడిఓసి కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులు, మెగా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. కలెక్టర్ భూ సేకరణ, మ్యుటేషన్, పరిహార చెల్లింపులు తదితర అంశాల్లో శాఖల సమన్వయం ద్వారా ముందుకు సాగాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా పారదర్శకంగా, న్యాయంగా వ్యవహరించాలనున చెప్పారు. సమావేశంలో ఫీల్డ్ స్థాయి సమస్యలను పరిశీలించి తక్షణ పరిష్కారాలు తీసుకోవాలని కూడా సూచన చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడీ కుసుమ కుమారి, ఇరిగేషన్ తహసీల్దార్లు నాగరాజు, రామారావు, కాటారం డిటి రామ్మోహన్, మెగా కంపెనీ ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.



# ఇంటి స్థలంపై వచ్చే అవాస్తవ ఆరోపణలకు వెంకటరెడ్డి నిరసన



**హనుమకొండ బ్యూరో/ అక్టోబర్17(జర్నలిస్ట్ వార్త)**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో శుక్రవారం, రావుల వెంకటరెడ్డి సుమారు 50 మంది గ్రామస్తులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొని, తన భూమి మీద అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు.వెంకటరెడ్డి మీడియాకు తెలిపారు, "1969లో మా నాన్న రావుల భుజంగారెడ్డి ఇల్లు నిర్మించుకుని ఇంటి నంబర్ కూడా పొందారు. ఆ ఇంటిలో మా నాన్నగారి మరణం, మా చదువులు, పెళ్లిళ్లు తదితర ఫంక్షన్లు జరిగాయి. అప్పటినుండి ఇప్పటివరకు భూమి మా స్వాధీనంలోనే ఉంది. గ్రామస్తులందరికీ ఇది తెలుసు. అని తెలిపారు. రావుల"నిరంజన్ రెడ్డి, రావుల సుధీర్ రెడ్డి మా ఇంటి పక్కన ఉన్నారు. గతంలో గ్రామస్తుల సమక్షంలో కాంపౌండ్ వాల్ నిర్మించాం. ప్రస్తుతం కాంపౌండ్ గోడ ఉంది. మా హద్దులు మాకు ఉన్నాయి మా భూమి లోకి అక్రమంగా గుండాలను తీసుకువచ్చి భయభ్రాంతులు నాపై సృష్టించడం అన్యాయం" అని అన్నారు. రావులవెంకటరెడ్డి మీడియాకు పేర్కొన్నారు, "ఏదైనా సమస్య ఉంటే గ్రామస్తులు, బంధువుల సమక్షంలో పరిష్కరించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. కానీ అవాస్తవ ఆరోపణలు చేయడం సరికాదు. సంబంధిత అధికారులు విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలనుకోరా గ్రామస్తులు బొడ్డు ప్రభుదాస్, రావుల అనిల్, బొడ్డు ఆల్బర్ట్, రావుల విజేందర్, అజిత్, నారాయణరెడ్డి తదితరులు మాట్లాడుతూ, "రావుల భుజంగారెడ్డి కుటుంబం 1969 నుంచి ఇప్పటివరకు భూమి వారసులా స్వాధీనంలో ఉందని ఉన్నారు. సమస్యలు ఉంటే పరిష్కారం చూడాలి, కానీ రావుల వెంకటరెడ్డి పై అనవసర ఆరోపణలు చేయడం తగదు" అని అన్నారు.

# సుప్రీంకోర్టు సీజెఐపై దాడి - ఎమ్మార్పీఎస్ నిరసన




**హనుమకొండ బ్యూరో/ అక్టోబర్ 17 (జర్నలిస్ట్ వార్త):**హనుమకొండ జిల్లా ధర్మసాగర్: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి పైన దాడి జరిగిన ఘటనకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మరియు అనుబంధ సంఘాలు ధర్మసాగర్ తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తపరిచాయి. మండల ఇంచార్జి గంగారపు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ, ఈ దాడి కేవలం సీజెఐపై జరిగినది కాకుండా, దేశంలోని దళితులపై, భారత రాజ్యాంగంపై, న్యాయ వ్యవస్థపై దాడిగా భావించవలసిందని పేర్కొన్నారు. జస్టిస్ గవాయి ఎస్సీ, ఎస్టీ, బీసీ సమూహాల రిజర్వేషన్ల పట్ల కీర్ణంగా స్పందించినందుకు కొంతమంది న్యాయవాదులు అగ్రకుల అభిమతంతో ఈ దాడి జరిపారని పేర్కొన్నారు. ఇలాంటి కుల దురాహంకారాలు ఆపకపోతే భవిష్యత్తులో దేశంలోని దళితులను ఏకీకృతం చేసి దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టే అవకాశం ఉందని హెచ్చరించారు. సుప్రీంకోర్టు సీజెఐపై దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బలమైన చట్టాలు తీసుకోవాలని ధర్మసాగర్ డిప్యూటీ తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ, మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ, మాచర్ల బాబు మాదిగ, సింగారపు పవన్ మాదిగ, పుట్ట ప్రశాంత్ మాదిగ, చిలుక రాజు మాదిగ, తాటికాయల శంకర్ మాదిగ, గంగారపు చేరాలు మాదిగ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## దేవునూర్‌లో అక్రమ మట్టి తవ్వకాలపై

# అధికారులు చర్యలు తీసుకోవాలి





**హనుమకొండ బ్యూరో /అక్టోబర్ (జర్నలిస్ట్ వార్త):**
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని దేవునూర్ గ్రామంలో అక్రమ మట్టి తవ్వకాలు క్రమంగా పెరుగుతున్నాయి. శుక్రవారం ప్రభుత్వ భూమిలో నుండి గ్రామంలో జెసిపి సహాయంతో ట్రాక్టర్లు మట్టిని తవ్వుతూ ప్రతి ట్రిప్పుకు 1,300 రూపాయల వరకు ఆదాయం సొంతం చేసుకుంటున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో మట్టి మాఫియా ప్రభుత్వాదానికి గండిస్తున్నారని మండిపడుతున్నారు. ఈ అక్రమ మట్టి తవ్వకాలపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.గ్రామంలో పలు ప్రాంతాల్లో మట్టిని తవ్వడం వల్ల భవిష్యత్ లో భూస్పతి సమస్యలు, నీటి సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉందని కూడా స్థానికులు చెప్తున్నారు వెంటనే సంబంధిత అధికారులు వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు

# భర్తను చీరతో ఉరివేసి చంపిన భార్య

## - ధర్మసాగర్ పోలీసుల దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి

### పెద్దపెండ్యాల గ్రామంలో విషాదం - నాలుగు పిల్లల భవిష్యత్తు అనిశ్చితిలో





**హనుమకొండ బ్యూరో /అక్టోబర్ 17 (జర్నలిస్ట్ వార్త )**
తన భర్తను చీరతో ఉరివేసి చంపిన భార్యను ధర్మసాగర్ పోలీసులు పట్టుకున్నారు. విచారణలో ఆమె చేసిన ఒప్పుకోలు హృదయ విదారకంగా మారాయి. కుటుంబ కలహాలు మద్యానికి బానిసైన భర్త అనుమానాల పాలు అయిన భార్య చివరికి ప్రాణం తీశిన దుర్ఘటనగా పోలీసులు వివరించారు.
తేదీ 16-10-2025న పెద్దపెండ్యాల గ్రామానికి చెందిన రాజారపు వెంకటయ్య (65) పోలీసులకు ఫిర్యాదు చేశారు. "నా కుమారుడు రాజారపు అశోక్ (33)ను నా కోడలు రాజారపు ఏ తాటి యాదలక్ష్మి చంపింది" అని ఆయన ఇచ్చిన దరఖాస్తు ఆధారంగా కేసు నమోదు చేసిన ధర్మసాగర్ పోలీసులు తక్షణమే దర్యాప్తు ప్రారంభించారు.

**కపిల్ వెంచర్ వద్ద నిందితురాలు పట్టుబడి**
పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేయగా, తేదీ 17-10-2025 ఉదయం పెద్దపెండ్యాల సమీపంలోని కపిల్ వెంచర్ వద్ద యాదలక్ష్మి దాగి ఉన్నట్లు సమాచారం అందింది. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు.



**ప్రేమతో మొదలైన బంధం అనుమానంతో అంతమైందీ జీవితం**
పోలీసుల విచారణలో యాదలక్ష్మి చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి:"నేను చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామానికి చెందినదిని. 2013లో పెద్దపెండ్యాల గ్రామానికి చెందిన అశోక్‌తో ప్రేమించి వివాహం చేసుకున్నాను. మొదట కలిసిమెలిసి జీవించాం. కానీ ఆ తర్వాత అశోక్ మద్యానికి బానిసై, నాపై అనుమానంతో తరచూ గొడవలు పెట్టుకునేవాడు. చివరికి తేదీ 16-10-2025 సాయంత్రం 6.30 గంటలకు నా మెడలో ఉన్న చున్నీతో భర్త మెడ చుట్టి బిగించాను. ఊపిరి ఆడక చనిపోయాడు.ఈ ఘోరానికి నలుగురు చిన్నారులు సాక్ష్యాలయ్యారు.
చైతన్య (12), చరణ్య (11), నాని (9), నిశాల్ (7) అనే పిల్లల ముందు ఈ ఘటన చోటుచేసుకుంది.

**రాత్రంతా కపిల్ వెంచర్ వద్ద దాక్కుని**
నేరం అనంతరం యాదలక్ష్మి ఇంటి నుంచి పారిపోయి పెద్దపెండ్యాల సమీపంలోని కపిల్ వెంచర్ వద్ద రాత్రంతా దాక్కుంది. ఉదయం రాంపూర్ వైపు వెళ్లే సమయంలో పోలీసులు పట్టుకున్నారు.

**పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగింపు**
మృతుడి తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉండడం, నిందితురాలు తరపున బంధువులు లేకపోవడంతో, పోలీసులు నలుగురు చిన్నారులను హనుమకొండ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సి డబ్ల్యూ సి)కి అప్పగించారు.

**పోలీసుల హెచ్చరిక**
ఈ ఘటనపై ధర్మసాగర్ సీఐ శ్రీధర్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించగా, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ విభేదాలను పెద్దల సలహాతో పరిష్కరించుకోవాలి. ఆవేశంలో ప్రాణాలు తీసే దారుణాలు మనిషితనాన్ని మర్చి వేస్తున్నాయి. యువ దంపతులు సహనంతో వ్యవహరించాలి," అని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీతోనే బీసీలకు న్యాయం

**18న బంద్ కి బీజేపీ సంపూర్ణ మద్దతు - బీజేపీ వరంగల్ జిల్లా కార్యదర్శి జడ సతీష్**

**వర్ధన్నపేట/అక్టోబర్17(జర్నలిస్ట్ వార్త):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు శనివారం 18న బీసీ బంద్ ఫర్ జస్టిస్ ని విజయవంతం చేయాలని బీజేపీ వరంగల్ జిల్లా కార్యదర్శి జడ సతీష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట. బలహీనవర్గాలకి చట్టసభలలో రిజర్వేషన్లు లేకపోగా, స్థానిక సంస్థలలో ఉన్న రిజర్వేషన్లు తగ్గడం, రిజర్వేషన్లను కాపాడుకోలేకపోవటం వలన బీసీలకి రాజకీయ అవకాశాలు దక్కటంలో అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు పట్ల చిత్తశుద్ధి లేదని, కోర్టు తీర్పు నిదర్శనమని సతీష్ అన్నారు. 42శాంతం బీసీ రిజర్వేషన్లపై అమలులో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలని అప్పుడే ప్రభుత్వానికి సూచించడం జరిగిందని గుర్తు చేశారు. బీసీ లను కాంగ్రెస్ మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్ల పట్ల సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని,42 శాతం పేరిట కాంగ్రెస్ బీసీ లను ఆశల పల్లకిలో ఊరేగించిందని,ఏమీ కాకముందే కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు.గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగానే, జీవో తీయడమే రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేసేందుకే కుట్ర పన్నిందన్నారు. రిజర్వేషన్ల పేరిట బీసీలను మోసం చేసి,రాజకీయ లబ్ధి పొందాలని చూసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన చేతగాని తనాన్ని ఇతర పార్టీలపై బురదజల్లే ప్రయత్నం చేసి, రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో 42% రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని అప్పటి వరకు బీసీల పక్షాన తాముండి పోరాడుతామని సతీష్ వెల్లడించారు రేపటి బంద్ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు ఇవ్వాలని వెల్లడించారు. స్థానిక సంస్థల్లో గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉంటే, 2019లో 23 శాతానికి కుదించారని, రిజర్వేషన్ల విషయంలో బీసీల కు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను 42 శాతానికి పెంచినప్పటికీ, చట్టాలను అడ్డంపెట్టి రిజర్వేషన్లకి అడ్డు పడటం అంటే సామాజిక న్యాయానికి,



సహజ న్యాయానికి అడ్డుపడటమే అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలను మభ్యపెట్టకుండా, పార్లమెంటరీ ప్రక్రియ ద్వారా చట్టపరంగా రిజర్వేషన్లు సాధించే ప్రయత్నాలు చేయాలని, రిజర్వేషన్ల సాధనకి సహకరించాలని డిమాండ్ చేసారు. రేపు 18 న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్ కి విద్యా సంస్థలు, కళాశాలలు, వ్యాపార రంగాలు మరియు అన్ని వర్గాలు సహకరించాలని కోరారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు బీజేపీ పూర్తి మద్దతు

## రేపటి రాష్ట్ర బంద్‌కి మద్దతు ప్రకటించిన బీజేపీ నాయకులు

### కాంగ్రెస్‌పై ధ్వజమెత్తిన జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్



**హనుమకొండ బ్యూరో/ అక్టోబర్17(జర్నలిస్ట్ వార్త)** ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బైరపాక కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.
రేపు (అక్టోబర్ 18) బీసీ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన బంద్ పిలుపుకు బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, ప్రభుత్వ ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలలో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని బీజేపీ మద్దతు తెలుపుతున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల బీసీల నోటికాడి ముద్దను నేలపాలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయంతో రిజర్వేషన్ల పేరుతో బీసీల మనోభావాలతో ఆటలు ఆడుతున్నారని, వీరికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని సౌడ రమేష్ మండిపడ్డారు. బీసీని ప్రధానమంత్రిగా చేసిన ఘనత భారతీయ జనతా పార్టీదే. కేంద్ర కేబినెట్‌లో 27 మంది బీసీలను మంత్రులుగా నియమించడం కూడా బీజేపీ పాలనలోనే సాధ్యమైంది. తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించిన ఏకైక జాతీయ పార్టీ కూడా బీజేపీదే" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు బాగాల నవీన్ రెడ్డి, ఐలోని అంజిరెడ్డి, సీనియర్ నాయకులు శశిధర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, ఈర్ల నవీన్, చిల్పూర్ మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్, స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షుడు సట్ల వెంకటరమణ గౌడ్, సురేష్, పెద్దపెండ్యాల గ్రామ నాయకులు వెంకన్న, అనిల్, రాజు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.